# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం17 అక్టోబర్ 2025


# వికె ఓపెన్ కాస్ట్‌ను ప్రైవేటీకరిస్తే ఉద్యమాలు తప్పవు

**కార్మిక హక్కులకు బంగంకలిగించే చర్యలు మానుకోవాలి**

**వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని**

**కూనంనేని సమక్షంలో పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరిక**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం):** కొత్తగూడెం ఏరియా పరిధిలో నూతనంగా ప్రారంభం కానున్న 'వికె ఓపెన్ కాస్ట్' ఉపరితల గని బొగ్గు వెలికితీత పనులను



కాంట్రాక్టుకు అప్పగిస్తే ఉద్యమాలు తప్పవని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వికె కోల్ మైన్ (వికెఓసి), పివికె 5బి మైన్స్లో జరిగిన పిట్ మీటింగులకు అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రైవేటీకరణ అంటే మక్కువ అని, ప్రజలకు చెందాల్సిన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని కార్మికవర్గం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులకు బంగం కలిగించే చేచర్యలను ఏలికలు మానుకోవాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో గుర్తింపు సంఘం లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై యాజమాన్యం స్పందించి తక్షణం పరిష్కరించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. మైన్స్ విసిట్ సందర్భంగా యువ కార్మికులు వాంకుడోత్ హీరాలాల్, దేవర సురేష్, ఇస్లావత్ అశోక్, బాలకృష్ణ, అనిల్, రవి, రాములు, లెనిన్, సురేందర్ నాథ్ రెడ్డి తదితరులు కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు, వీరికి కూనంనేని ఎర్ర కండువాకప్పి యూనియన్లోని ఆహ్వానించారు.

**జిఎం కార్యాలయాన్ని సందర్శించిన కూనంనేని:**

కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు గురువారం సందర్శించారు. జనరల్ మేనేజర్ శాలేంరాజు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మికుల సమస్యలు, కార్మికవాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, రమణమూర్తి, గట్టయ్య, సుధాకర్, ప్రసాద్, హుమాయూన్, ఎస్ నాగేశ్వర్రావు, భూక్యా రమేష్, బందారు మల్లయ్య, రాంచందర్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో జిల్లాకు 2వ స్థానం

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్**

నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం): ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇండ్ల పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకుగాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు .అంతేకాక బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజక్టు డైరెక్టర్ రాజకుమార్ ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్ ను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.నల్గొండ జిల్లాకు ఇందిరమ్మండ్ల పథకం కింద మొత్తం 19625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటివరకు 13581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో 10116 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్కసెప్టెంబర్ మాసంలోనే జిల్లాలో 5919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి.అంతేకాక, సెప్టెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 80 కోట్ల రూపాయల చెల్లింపులను చేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర వ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్గొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే ,ఇందిరమ్మ ఇండ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి,ఎల్ 1,ఎల్2,ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతో పాటు, చెల్లింపులలో కూడా నల్గొండ జిల్లా 2 వ స్థానంలో నిలిచింది. కాగా మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పి డి కి శుభాకాంక్షలు తెలిపారు.



## సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం):** సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయంలో వైద్యులు సృజన, శరణ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె పని చేయకుండా ఆగిపోయిన సమయంలో వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు కాపాడటానికి సిపిఆర్ అత్యవసర మనీ అన్నారు. ఇటీవల చాలామంది వ్యక్తులు సిపిఆర్ అందించడం వలన బ్రతికిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు డిఎంహెచ్వో, చంద్రశేఖర్ డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యకరమైన వెన్నెముక సురక్షితమైన శస్త్రచికిత్స

**మెడికవర్ హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాధిత్య**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం):** ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 16న వెన్నెముక దినోత్సవం అనస్థీషియా దినోత్సవం జరుపుకుంటారని మెడికవర్ హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాధిత్య తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాధిత్య మాట్లాడుతూ ఇప్పటివరకు విజయవంతంగా 300కి పైగా న్యూరో సర్జరీలు పూర్తి చేసినట్లు తెలిపారు. "ఇప్పటి జీవనశైలిలో ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, మొబైల్ ,ల్యాప్‌టాప్‌ల వాడకం అధికం కావడం వల్ల వెన్నెముక సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయన్నారు. వెన్నెముక నొప్పి, మెడ నొప్పి, నడుము నొప్పి వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సరైన భంగిమలో కూర్చోవడం, వ్యాయామం చేయడం, సరైన బరువు నిర్వహించడం ద్వారా వీటిని నివారించవచ్చునని తెలిపారు. "శస్త్రచికిత్సల్లో అనస్థీషియా విభాగం పాత్ర ఎంతో ముఖ్యమైనదని, రోగి సురక్షితంగా ఉండేందుకు అనస్థీషియా నిపుణుల సహకారం అత్యంత కీలకమన్నారు. ఈ సందర్భంలో మెడికవర్ హాస్పిటల్స్ అనస్థీషియా నిపుణులు డా. వాను చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ స్పైన్ డే సందేశాన్ని పాటించి, ఆరోగ్యకరమైన వెన్నెముకతో జీవించాలన్నారు.

## తేజస్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్

**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం):** 69వ ఎస్ జి ఫ్ అండర్ 17 క్రికెట్ కరీంనగర్ జిల్లా సెలక్షన్ 2025 తేజస్ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధీలు గా ఎస్ జి ఫ్ ప్రధాన కార్యదర్శి బి. వేణుగోపాల్, ఫిజికల్ డైరెక్టర్లు కే. క్రిష్ణ, ఏ. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, ఎల్. వెంకటరమణ,నరేన్. తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నా విద్యార్థులకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగింది జోనల్ స్థాయి లో ఎంపికై జిల్లా కి మంచి పేరు తీసుకు రావాలని కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు అభినందించారు.





## వరిధాన్యం కొనుగోళ్ళు షురూ

**నూతనకల్ అక్టోబర్ 16 (నినాదం):** ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళు చేపట్టేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది.దాంట్లో భాగంగా గురువారం మండ ల కేంద్రంలో తాళ్లసింగారం, నూతనకల్, ఎడవల్లి, ఎంకేపల్లి, చిల్పకుంట్ల,ఎర్రపాహడ్,దిర్శనపల్లి, అలుగునూరు..గ్రామాలలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయ సుధ సుధాకర్ రెడ్డి,ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. వడ్ల కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కాంటా వేసిన రెండు రోజుల్లో రైతులకు వడ్ల పైసలు అకౌంట్లో వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపీఎం వెంకట్ రెడ్డి,సీసీ సునీత, కృష్ణ,పసుల అశోక్, చంద్రారెడ్డి, శంకర్ రెడ్డి, నాగమల్లు, కంప్యూటర్ ఆపరేటర్ ఉదయ్,బుక్ కీపర్, రైతులు తదితరులుపాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

**ఎస్సై సాయి కిషోర్ రెడ్డి...**

**దమ్మపేట, అక్టోబర్ 16(నినాదం):** దీపావళి పర్వదినం పురస్కరించుకుని బాణాసంచా విక్రయాలకు వ్యాపారులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బాణాసంచా వ్యాపారులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తాత్కాలిక బాణాసంచా దుకాణాలు నిర్మించుకునే వ్యాపారులు పాల్వంచ సబ్ డిజిటల్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం వ్యాపారులు బాణాసంచా దుకాణాలను ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలని, అట్టి ప్రదేశానికి సంబంధిత ఎన్ఓసి సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించకుదని తెలిపారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు, సమావేశ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయరాదని అన్నారు. తాత్కాలిక టపాకాయల షాపులకు అగ్నిమాపక శాఖ నుండి భద్రత చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.




## ఆకస్మిక తనిఖీతో హడలెత్తిస్తున్న కలెక్టర్





**విస్తృత పర్యటనలు.. ఆకస్మిక తనిఖీలు**

**అ'టెన్షన్'లో అధికారులు, సిబ్బంది**

**జిల్లా పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**కోదాడ, అక్టోబర్ 16 (నినాదం):** జిల్లా పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు..కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేస్తు, ఎప్పుడు ఏ కార్యాలయానికి వస్తారోనని అధికారులు, సిబ్బంది అ'టెన్షన్'లో ఉంటున్నారు. ... గురువారం మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ డి. సత్య నారాయణ, ఎంపీఎస్ ఓ సంపత్,జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్ ,రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు విధులకు రిపోర్ట్ చేయలేదు. కార్యాలయ సమయం ఉదయం 10.30 దాటినప్పటికి సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గైర్హాజరైన వారందరినీ విధులనుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాక ఈ అంశం పై తహసీల్దార్ సరితను వివరణ కోరారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, మొత్తం కార్యాలయంలో 18 మంది ఉద్యోగులకు గాను నలుగురు ఉపనియామకంపై ఇతర కార్యాలయాలలో పని చేస్తుండగా, ఇద్దరు ఆకస్మిక సెలవులపై ఉన్నారు. మరొక ఉద్యోగి సర్వే విధులకు వెళ్లారు.డిప్యూటీ తహసిల్దార్, ఎంపీ ఎస్ఓఎస్, రికార్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాలేదు.తక్కినవారు హాజరయ్యారు. సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరు కావాలని, ఒకవేళ విధులకు గైర్హాజరైనా ,ఆలస్యంగా వచ్చిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## బిసి జేఏసీ చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్

**రాష్ట్ర బందుకు అందరూ సహకరించాలి**

**అల్వాల్, అక్టోబర్16 (నినాదం):** బీసీ రిజర్వేషన్ సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ (బిసి జేఏసీ )'బంద్ పర్ జస్టిస్ 'పేరుతో ఈ నెల 18 రాష్ట్ర బందుకు అన్ని వర్గాల వారు సహకరించి విజయంతం చేయాలని మల్కాజ్గిరి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని సంతోష్ మాత టెంపుల్ వద్ద సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిని నరసింహ గౌడ్, ఒగ్గు చంద్రశేఖర రావు, కరణం గోపి, సిపిఐ నాయకులు కాసర్ల నాగరాజు, జనసేన నాయకులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు జోగు శ్రీనివాస్, పేపర్ శ్రీను, బిక్షపతి పటేల్, బీసీ నాయకులు పిట్టల భాస్కర్, కే సంపత్, రాజు గౌడ్, రామాచారి, కే అశోక్, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీని బజారుకీడ్చిన కమిషనర్..!

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 15 (నినాదం):** ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు విధులు చక్కగా నిర్వర్తించకపోతేపై అధికారులు మందలిస్తారు. ప్రభుత్వం దృష్టికి వెళ్తే బదిలీ చేస్తారు. ఇవి రెండు కాకుండా ప్రభుత్వ లో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులకు వినతి పత్రం ఇవ్వడం ఏంటి..? ఇదే విచిత్రం. జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ ఇప్పుడు అధికారికంగా కాంగ్రెస్ కాదు టిఆర్ఎస్ కాదు.. సహజంగా మున్సిపాలిటీలన్నీ ఎమ్మెల్యేల కనుసనల్లోనే పనిచేస్తాయి. ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లేదా ఇండిపెండెంట్ ఉన్నప్పుడు అధికారులంతా ప్రభుత్వ పరిధిలోని పని చేయాలి. జగిత్యాల మున్సిపాలిటీలో అలా జరగడం లేదు. పైగా తీవ్రమైన అవినీతి ఏ పార్టీకి చెందని ఎమ్మెల్యే సంజయ్ పేరు చెప్పుతూ. కొంతమంది అధికారులు రెండు చేతుల సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో మున్సిపల్ అధికారులు తీవ్రంగా విఫలఅవ్వడమే కాకుండా ఎంపికలో అవినీతికి పాల్పడినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పబ్లిక్ గా నిలదీశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పరువు ఉన్నట్టా ..?పోయినట్టా..?



## మా ఇంటిలో జరిగే శుభకార్యానికి రండి

**అంబేడ్కర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు**

**ఏఐసిసి కోర్డినేటర్ ఇరు రాష్ట్రాల వార్ రూమ్ ఇంచార్జి, రుద్ర సంతోష్ కుమార్**

**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం):** అంబెడ్కర్ స్టేడియంలో వాకర్స్ సభ్యులను తమ ఇంటి శుభ కార్యానికి ఆహ్వానించిన, ఏఐసిసి కోర్డినేటర్ ఇరు రాష్ట్రాల వార్ రూమ్ ఇంచార్జి రుద్ర సంతోష్ కుమార్ తన కూతురు నూతన వస్త్ర అలంకరణ ఈ నెల 19ఆదివారం రోజున రాజ శ్రీ గార్డెన్ లో జరిగే కార్యక్రమానికి రావలిసిందిగా స్వయంగా వచ్చి స్టేడియంలో రచ్చ బండ వాకర్స్, సభ్యులను మొదటగా ఆహ్వానించి, సీనియర్ వాకర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కు శుభలేక అందించి కార్యక్రమానికి రావాలని కోరారు. తరువాత వాకర్ ఇంటర్నేషనల్ గౌరవ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి, అంబెద్కర్ వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కన్నం శ్రీనివాస్ తదితరులకు కార్డు ఇచ్చి రావలిసిందిగా కోరారు.వాకర్స్ సభ్యులకు పేరు, పేరునా రావాలని కోరారు ఈ సందర్భంగా రుద్ర సంతోష్ మాట్లాడుతూ, వాకర్స్ సభ్యులు అందరు కలసి కట్టుగా ఉండాలని,ఏ సందర్భం అయిన వాకర్స్ ప్రేమ తో స్వీకరించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పెంచాల కిషన్ రావు, పోలీస్ సత్తన్న, పిసి కిషోర్, పుల్కామ్ శ్రీనివాస్, కేంసారం తిరుపతి, ఆడెపు కమలాకర్, కొమురయ్య, శ్రీధర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, రాజ నాగేంద్ర శర్మ, తోడుపునూరి శ్రీనివాస్, రాగి రాజకుమార్, పొన్నం రాజు, సుమన్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

**హుజరాబాద్ మండలం రంగాపూర్‌లో ఘటన**



**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** హుజురాబాద్ మండలం లోని రాంపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన చింటూ అనే యువకుడు ఇసుక ట్రాక్టర్ను నడుపుతున్నాడు. అతను విలాసాగర్ నుంచి పెద్దపాపయ్య పల్లెకు ఇసుకను తరలించి అన్లోడ్ చేసిన అనంతరం తిరిగి తన స్వగ్రామం రంగాపూర్ బయలుదేరాడు. ఈ క్రమంలో రాంపూర్ శివారులోకి రాగానే నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ట్రాక్టర్ను డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే అదుపు తప్పిందని తెలుస్తోంది. వేగాన్ని నియంత్రించ లేకపోయిన ట్రాక్టర్ ఒక్కసారిగా రహదారి మీది నుంచి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాచింటూ తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయిన డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు, స్థానికుల సహాయంతో ప్రయత్నాలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగమే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ మృతితో రంగాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 17 అక్టోబర్ 2025




## ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన పింగళి రమేష్

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం శ్రీనివాసు ను పరామర్శించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం రమేష్ మాట్లాడుతూ, శ్రీనివాస్ తండ్రి మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం టిఆర్ఎస్ వై నాయకులు పూర్ణ జవాజి చిరంజీవి, రాపర్తి అఖిల్ మధు తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**వెల్గటూర్,అక్టోబర్16(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్ గ్రామంలో తనుగుల శివ(32) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శాఖాపూర్ గ్రామానికి చెందిన తనుగుల శివ(32) అనే యువకుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.అలాగే ఈ మధ్య కాలంలో అతని మానసిక పరిస్థితి కూడా సరిగా లేదు.గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.మృతుడికి ఆరేళ్ల లోపు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.



## న్యాయం చేయాలని ఆస్పత్రి ముందు బాధిత కుటుంబం ఆందోళన

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని సంజీవని ఆసుపత్రి ముందు గతంలో ఇదే ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటర్ గా పనిచేసిన పడాల కిరణ్ కుమార్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో తాను సంజీవని ఆస్పత్రిలో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని ఆసుపత్రి ప్రారంభించిన 14 నెలల తర్వాత తాను బయటకు వెళ్లిపోవడం జరిగిందని తనకు రావలసిన డబ్బులు లెక్క చూసి ఇవ్వాలని పలుమార్లు ఆస్పత్రి యజమాన్యాన్ని కోరినప్పటికీ వారు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గురువారం ఆస్పత్రి ముందు కిరణ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. గతంలో పలుమార్లు డబ్బుల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో కూడా చర్చలు జరిగినప్పటికీ వారి నుండి స్పందన రాలేదని తనకు న్యాయం చేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వెంటనే ఆస్పత్రి యజమాన్యం స్పందించి తనకు రావలసిన డబ్బులు వచ్చేలా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని కిరణ్ కుమార్ గౌడ్ తో మాట్లాడి డాక్టర్లతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

**ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత...**

గురువారం పడాల కిరణ్ కుమార్ గౌడ్ ఆసుపత్రి ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో అతని భార్య పెట్రోలు తన మీద పోసుకొని అంటించుకునే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న స్థానికులు అడ్డుకున్నారు. చివరకు పోలీసుల రంగ ప్రవేశం చేసి ఆందోళన విరమించారు.

## కరెంటు షాక్‌తో వృద్ధురాలు మృతి



**మల్యాల, అక్టోబర్ 16 (నినాదం):** జగిత్యాల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో గురువారం వెనగంటి రాజేశ్వరి (84 )అనే వృద్ధురాలు కరెంటు షాక్ తో మృత్యువాత పడ్డట్టు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చెందిన వినగంటి సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడలో దర్శనం చేసుకుని అనంతరం బుధవారం కొండగట్టుకు చేరుకున్నారు గురువారం ఉదయం 6:30 సమయంలో సత్యనారాయణ తల్లి రాజేశ్వరి, తన భార్య సరిత కలిసి గుట్ట పైన గల కోనేరు పక్కన ఉన్న టాయిలెట్స్ దగ్గరికి వెళ్లి టాయిలెట్స్ గోడకు అనుకొని ఉన్న ఇనుప జాలిని ముట్టుకోవడంతో అత్త కోడళ్ళు ఇద్దరికీ కరెంటు షాక్ కు గురి కావడంతో వృద్ధురాలు రాజేశ్వరి అక్కడికక్కడే పడిపోగా సరితకు స్వల్ప షాక్ కు గురికావడంతో వీరిని గమనించిన కొడుకు సత్యనారాయణ తల్లి భార్యను తన కారులో జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాజేశ్వరి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని తన తల్లి మృతికి కారణం దేవాలయ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మృతురాలి కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ వివరించారు.

# ప్రచార రథంపై పరమేశ్వరుడి దర్శనమా?





### పురాతన ఆలయం.. రాతి కట్టడాలతోనే నిర్మించాలి

### 5 వేలకు పైగా చిరు వ్యాపారుల జీవనోపాధి ఎట్లా..

### నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**వేములవాడ, అక్టోబర్ 16(నినాదం):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం ప్రచార రథంపై దర్శనం ఎలా కొనసాగిస్తారు, భక్తులు ప్రచార రథం చుట్టూ తిరగాలా అని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. గురువారం ఆయన నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క -సారక్క, మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు. రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకు పైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారు. ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో పడతారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీటు నిర్మాణాలు కాకుండా కృష్ణ శిలలతో రాతి కట్టడాలే నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు . అలాగే రాజన్న ఆలయాన్ని ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలి అన్నారు. అదే విధంగా ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్కో ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తరణ జరిపినది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనేనని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మెషిన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. జాతరలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, నాయకులు కటకం మల్లేశం, గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫీ, గోపి, మధు, అరుణ్, తంపుల సుమన్, పసుల అంజి, నాగుల రాము గౌడ్, రెహమాన్, సయ్యద్, నాయకులు రమేష్ రావు, ప్రతాప్ తదితరులు ఉన్నారు.



## అటవీశాఖ అధికారులపై దాడి

### ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**వేములవాడ, అక్టోబర్ 16(నినాదం):** మద్యం మత్తులో విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ అధికారులపై దాడి చేసిన ఘటనలో అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు కోనరావుపేట ఎస్ఐ కె.ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మర్రిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల వద్ద కడకుంట్ల విజయ్, చెలిమెల ప్రవీణ్ అనే ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో గస్తీలో ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫర్స్ కొంగర సుదర్శన్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ స్టాఫ్ దప్పుల బలరాంతో గొడవపడి గల్లా పట్టుకొని నెట్టివేశారు. ఈ మేరకు బీట్ ఆఫీసర్ సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులిద్దరిని రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్

### కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు ఈజీఎస్ తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయిలో నిలదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం జీవోలు ఇచ్చేసి.. ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడు తుంద న్నారు.రాజ్యాంగాన్ని సవరించకుండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు.




## ఘనంగా పొనగంటి జన్మదిన వేడుకలు

### భారీగా తరలివచ్చిన అభిమానులు గజమాలతో సత్కారం

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఆయన అభిమానులు నిర్వహించారు. గురువారం పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద మల్లయ్య జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన అభిమానులు అట్టహాసంగా నిర్వహించారు. మల్లయ్యను గజమాలతో సత్కరించి ఖడ్గాన్ని బహూకరించిన ఆయన అభిమానులు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ, తనపై అభిమానంతో నా జన్మదిన వేడుకలను ఇంత అటాహసంగా ఏర్పాటు చేసిన కార్యకర్తలకు అభిమానులకు నా శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మీ ఆశీర్వాదం ఎప్పుడు నాపై ఇలాగే ఉండాలని నాకు ఊపిరి ఉన్నంతవరకు మీకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పొన్నగంటి సారంగం రావికంటి రాజు దిడ్డి రామ్ కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మహిళ మండల అధ్యక్షురాలు కోడం రజిత జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పాతకాల ప్రవీణ్ గుల్లి ప్రతాప్ దొడ్డ నవీన్ రవికుమార్ ఏగీత అశోక్ గడ్డం దీక్షిత్ సన్నీ ప్రముఖ వ్యాపారి విపిఎస్ తోపాటు సుమారు 200 మంది కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యం





### స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ విజయవంతం

### న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ మసిపట్ల తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** శాస్త్ర సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న నేటి తరుణంలో విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే మిలీనియం ప్లే స్కూల్ లక్ష్యమని పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని మిలీనియం ప్లే స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆలోచన శక్తిని ఉపయోగించి తెలుగు, హిందీ ,ఇంగ్లీష్, సైన్స్ మాథ్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన వివిధ రకాల నమూనాలను ప్రదర్శించడమే కాకుండా వాటిని గురించి తల్లిదండ్రులతో పాటు పలువురికి వివరించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు చేసిన వివిధ రకాల నమూనాలను పరిశీలించి వారు మాట్లాడుతున్న తీరు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం ప్లే స్కూల్ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు విద్యార్థులలో వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడంతో పాటు సర్వతో ముఖాభివృద్ధి సాధించే విధంగా అన్ని రకాల పండుగలను సైతం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే పాఠశాల యొక్క ధ్యేయమని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ట్రస్మా జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, వాక్స్ పాప్ స్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి ,ప్రతాప్ రెడ్డి, కేరళ స్కూల్ వ్యవస్థాపకులు బిన్నీ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ సంఘాల జమ్మికుంట బంద్‌ను విజయవంతం చేయాలి

**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం):** ఈనెల 18న బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా జమ్మికుంట బందును సంపూర్ణంగా విజయవంతం చేయాలని బిసి ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చాణిక్య డిగ్రీ కళాశాల లో బీసీ సంఘాల నాయకుల తో సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, ఈనెల 18న శనివారం బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బందుకు సంఘీభావం తెలుపుతూ, జమ్మికుంట పట్టణ పట్టణంలో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. కావున పట్టణంలోని అన్ని కుల సంఘాలకు చెందిన, అన్ని పార్టీలకు చెందిన, అన్ని వర్గాలకు చెందిన బిసి నాయకులంతా ఒక్క తాటిపై ఉండి బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేయవలసిన ఆవశ్యకత అవసరము ఎంతైనా ఉందన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం లోని వీణవంక జమ్మికుంట ఇల్లందకుంట హుజురాబాద్ మండలాల లో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య వర్గాలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బందు పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, కాసుల కిరణ్ కుమార్, దాసరి రామ్మూర్తి, ధర్మల శంకర్, గుడిమల్ల బలరాం, రాంబాబు, మల్లికార్జున్, ఆకుల పోచయ్య, ఆవుల తిరుపతి, రావుల అశోక్, బూరుగుపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, కైలాసకోటి గణేష్, చుక్క భాస్కర్, రాజమౌళి, పూసాల శ్రీనివాస్, అనుదీప్, రాకేష్, శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 17 అక్టోబర్ 2025


## బీసీ కుల సంఘ జేఏసీ కమిటి ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని బీసీ కుల సంఘాలు సామాజిక కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీల బీసీ ముఖ్య నాయకులు కలిసి జేఏసీ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం అన్ని సంఘాలు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఒకే వేదిక మీద ఉండి బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగపరంగా షెడ్యూల్ 9 లో చేర్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల నుండి చైర్మన్ కన్వీనర్ కో కన్వీనర్ వైస్ చైర్మన్ పదవులు ఏర్పాటు చేశారు. కమిటీకి చైర్మన్‌గా పైడిపల్లి రమేష్ ఎన్నుకోగా వర్కింగ్ ఛైర్మెన్ గా గట్ల రాజన్న, కన్వీనర్లు గా అందే భాస్కరా చారి, జోగు బుచ్చన్న, కో కన్వీనర్లు గా బర్ల గట్టయ్య పటేల్, క్యాతారాజు సాంబమూర్తి,, గుమ్మడి ప్రదీప్ పటేల్, మేకల సంపత్ యాదవ్, అమృత అశోక్ కురుమ, నలిగేటి సతీష్ యాదవ్, పోతర్ల మల్లికార్జున్, కో ఆర్డినేటర్ గా శేఖర్ నాని, మహిళా కమిటీ చైర్మెన్‌గా మేకల రజిత, వర్కింగ్ చైర్మెన్ గా జే. పద్మ, కన్వీనర్ గా బి. పద్మలను ఎన్నిక చేశారు. ఇదే స్ఫూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వాల విఫలమయ్యాయని ఈ క్రమంలో ఈనెల 18న పిలుపునిచ్చిన బంద్‌లో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాజకీయ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులను ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. బుధవారం ముల్కనూరు గ్రామ శివారులో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ముల్కనూర్ పోలీసులు ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం మరియు రెండు చరవానిలు ఐదు గ్రాముల ఎండు గంజాయిని విలువ 500 స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు. పట్టుబడ్డ యువకులు అజయ్ ,మహేందర్ అనే ఇద్దరు యువకులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం) :** వనపర్తి జిల్లా పెద్దమందడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జివికే ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపీఆర్ పై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటు వచ్చినప్పుడు, గుండె పనితీరు ఆగిన వెంటనే తక్షణ సహాయం అందించడానికి సిపీఆర్ విధానం ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత గురించి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బుద్వేష్, భార్గవి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 108 వనపర్తి జిల్లా మేనేజర్ మెహబూబ్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శాంతన్న, 108 సిబ్బంది భాస్కర్, యోగేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## పంటల నమోదు ప్రాముఖ్యత పై వీడియో కాన్ఫరెన్స్



**మల్హర్, అక్టోబర్ 16 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని కొయ్యుర్ రైతు వేదికలో వ్యవసాయ కమిషనర్, వ్యవసాయ డైరెక్టర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కొయ్యూరు రైతు వేదిక నుండి భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి జె బాపు, వ్యవసాయ సంచాలకులు రమేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించడం జరిగింది. ఈ కాన్ఫరెన్స్ లో పంట నమోదు, పత్తి అమ్మకం, కపాస్ కాటన్ కిసాన్ యాప్ యొక్క ప్రాధాన్యత, వ్యవసాయ యాంత్రీకరణ వినియోగం ప్రాముఖ్యత పై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఉద్యానవ శాఖ అధికారి శ్రీపాల్, మార్కెటింగ్ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారి శ్రీజ, మండలంలోని ఆయా గ్రామాల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## 18న బంద్‌కు సహకరించండి

### -భీమదేవరపల్లి బీసీ ఐక్యవేదిక

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (నినాదం):** జనాభా నిష్పత్తిలో బీసీలకు రావాల్సిన వాటా 42%బీసీలకు దక్కాలని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ రక్షణ కల్పించాలని రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు అక్టోబర్ 18న బందుకు సహకరించాలని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని బీసీ ఐక్యవేదిక పిలుపునిచ్చింది. బీసీ నిష్పత్తి ప్రకారం బీసీలకు 42% ఇవ్వాలని బీసీలకు రావలసిన వాటాలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఈనెల 18న జరిగే బందును మండలంలోని వర్తక వాణిజ్య హోటల్ యజమాన్యాలు సహకరించాలని అతిబంధును విజయవంతం చేయాలని బీసీఐకి వేదిక కోరుకున్నది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ ఆదరీ శ్రీనివాస్ మండల సురేందర్ ఆదరీ రవీందర్ అప్పని బిక్షపతి నగరబోయిన నాగరాజు ఆదరీ రమేష్ అలుగు సంపత్ బోడ బాలరాజు తిరుపతి సదానందం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం)** బాల్య వివాహాల నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని గోపాల్ పేట ఎంపీడీవో భవాని అన్నారు. గురు వారం వనపర్తిజిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రూరల్‌డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులపరిరక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కె.దివ్య భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగాఎంపీడీవో భవాని మాట్లాడుతూ చిన్న వయసులో పెండ్లిల్లు చేయడం వల్లఆడపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని, రక్తహీనతతో రోగాల బారినపడుతున్నారని చెప్పారు. బాల్యవివాహాల వల్ల కుటుంబ భారం, అత్తమామలవేధింపులు లతో బాలికలు సమస్యల్లో చిక్కుకుంటున్నారని చెప్పారు. బాల్యవివాహాలు చేస్తే ఆడపిల్ల, మగ పిల్లవాడి తల్లిదండ్రులపై, బాల్యవివాహాలుప్రోత్సహించే వారి పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని చెప్పారు. బాల్య వివాహాల వల్ల కేసులతో పాటు రెండేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో తల్లిదండ్రుల నిరక్షరాస్యతతో ఆడపిల్లలకు బాల్య వివాహాలు




చేస్తున్నారని, అటువంటి వారికి చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరుముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలనకు గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించ వలసిన అవసరం ఎంతైనా ఉందనిచెప్పారు. ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు, మద్యంసేవించడం, దొంగతనాలు, చెడు వ్యసనాలకు లోను కాకుండా యువత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆటపాటలతో పాటు చదువులో రాణించాలని కోరారు. మంచిగా చదువుకొని పుట్టి పెరిగిన గ్రామాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ చాంద్‌పాషా మాట్లాడుతూ బాలబాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి ఆహారంతీసుకోవాలని, బయట చిరు తిండ్లు తినకూడదని, నీళ్లు ఎక్కువగా తాగాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్నప్పటినుండే మంచి అలవాట్లునేర్చుకోవాలని కోరారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ కె.దివ్యభారతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకుంటే జరిగే అనర్థాలపైప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేందుకు రూరల్ డెవలప్మెంట్ సొసైటీఆధ్వర్యంలో బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఈబోర్డులు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అవగాహన పెరుగుతుందని తెలిపారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ సుజాత, ఏ ఆర్ ఐప్రసన్న లక్ష్మి, సిడబ్ల్యు ఆఫీస్ లక్ష్మి, నాగరాజు, లోకేశ్వరి, గ్రామపరిపాలన అధికారులు బాలరాజు, మౌనిక, దివ్య, పంచాయతీ కార్యదర్శి నిర్మల,గ్రామ సంఘం లీడర్లు, కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, లెక్చరర్లుశ్రీనివాసులు, స్వర్ణలత, వెంకటేష్, అమూల్య, సోమయ్య, శేషయ్య, రాములు,శ్రీధర్ బాబు, అనిల్ కుమార్, బాలికలు పాల్గొన్నారు

## 18న బీసీల తెలంగాణ బంద్‌ను జయప్రదం చేయండి

**వరంగల్ అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** ఈనెల 18న బీసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని జరుగు తెలంగాణ బంద్ ను జయప్రదం చేయాలని బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ,బీసీ జె ఎసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో బందారపు శ్రీనివాస్ గౌడ్ , కొండ శ్రీశైలం యాదవ్ ల ఇంఛార్జీల అద్వర్యంలో గురువారం బీసీ జేఏసీ రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంత వాటాను రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని , 42శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వ జీవో పై హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా ఈ నెల 18న శనివారం రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఆత్మగౌరానికి నిదర్శనం ఈ బందు అన్నారు . 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు . బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ముంజాల రాజేందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లెశ్రీనివాస్ , బీఆర్ ఎస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరె సుధాకర్ ,బీజెపీ మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ , సోసైటి డైరక్టర్లు అబోత్ అశోక్ యాదవ్ , బూషబోయిన రాజు యాదవ్ , బీఆర్ ఎస్ సినియర్ నాయకులు



పులిగిల్ల యాదగిరి యాదవ్ , బహుజన రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ కొండ శ్రీశైలం యాదవ్ ,కురుమ సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు కోరె రాము , బోమ్మెర మునెందర్ గౌడ్ , కుండె మహెష్ , చిట్టెబోయిన ప్రవీణ్ ముదిరాజ్ , అరె సంపత్ కుమార్ , గోవిందు కుమారస్వామి , చేంచల లక్ష్మి నారయణ , పగిడిపాల బాలరాజ్ ,తండరమేష్ గౌడ్ , గోడుగు అయిలోని ,లింగాల మల్లిఖార్జున్ , ఏషబోయిన పురుషోత్తం యాదవ్ , శివరాత్రి వెంకన్న , మంచ అశోక్ యాదవ్ , ఎస్ కె. సైదుల్ పలు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అవసరం లేని చోట కల్వర్టుల నిర్మాణం

**-అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాధనం దుర్వినియోగం**

**-బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాది మున్నూరు రవీందర్**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 16 (నినాదం)** అవసరం లేని చోట కల్వర్టులనునిర్మాణం చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. గురువారంవనపర్తి లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వనపర్తి జిల్లా కేంద్రం లోని మర్రికుంట చెరువు 30 సంవత్సరాల క్రింది వరకుపెబ్బేరు రోడ్డుకు కుడివైపున వున్న పోలాలకు 2 కాలల పాటు 3 తూముల ద్వారనీటి వసతి లబించేదని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో చెరువు కుడివైపు రాతికట్టడంతో హద్దు నిర్మిస్తూ తూములు మూసివేయడం జరిగిందని, అలుగు ద్వారవెళ్తున్న నీరు పాత చానల్ ద్వార పెబ్బేరు రోడ్డులో వున్న రోడ్ డ్యాంద్వార నీళ్ళు పారేవని వివరించారు. గత సంవత్సరం తప్పుడు అంచనాతో రోడ్‌డ్యాం దగ్గర కట్టవలసిన కల్వర్టు దానికి 500,600 అడుగుల దూరంలో మర్రికుంటవైపు నిర్మించడం జరిగిందని చెప్పారు. దానికి ఇరువైపుల కాలువలు లేవని తానుఅధికారులను నిలదీయగా రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమాధానంచెప్పలేక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారని ఆయనవివరించారు. అక్కడే ఇల్లు నిర్మించిన వ్యక్తిపై కక్షతో కల్వర్టునిర్మించారని తెలిసిందన్నారు. దీనికి కారణం మాజీ జడ్పిటిసి ప్రస్తుతరాజకీయ నాయకుల అండతో చేశారని, అతను పనులు పర్యవేక్షించడంతో ఇది నిజమనితేలింది అన్నారు. ఆయన ఆగడాల్లో బాగంగా ఈ కల్వర్టుకు అలుగు నీరు లింక్‌చేసేందుకు చెరువు పక్కన కొత్తగా ఎదురు కాలువపై భాగంగా మర్రికుంట వైపుప్లాట్ల స్థలాల్లో తీయడం జరిగినదని చెప్పారు. ఇంతటితో ఆగక కల్వర్టు కుకుడివైపున ప్లాట్ల స్టలంలో కాలువ కొత్తగా ఏర్పాటు చేస్తూ సూర్యచంద్రస్కూల్



రోడ్డులోని కొత్తగా నిర్మించిన డ్రైనేజీ కాలువలో కలపడం ఆశ్చర్యకరమని దుయ్యబట్టారు. 32 ఫీట్ల వేడల్పు అంటు 3 ఫీట్ల అడుగులకాలువలో కలపడం ఏమిటని ప్రశ్నించారు. పెబ్బేరు రోడ్డుకు ఇరువైపుల కాలువలనిర్మాణంలో ఇది కలిపే అవకాశం వున్న కలుపకపోవడనికి గల కారణం ఏమిటనిప్రశ్నించారు. ఇప్పటికే ప్లాట్ యజమాని ఒకరు వీళ్ళ ఆగడాలపై హైకోర్టునుఆశ్రయించారని, దీని విషయం తెలిసి కూడా కలెక్టర్ స్పందించక పోవడందురదృష్టకరమని అన్నారు. ఒకవేళ ఇదే పరిస్తితి కొనసాగితే వీళ్ళ అవినీతి న్యాయ స్థానాల ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు.ఇప్పటికైనా జిల్లాకలెక్టర్ స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని, పాత కాలువలనుపునరుద్ధరించాలని, కబ్జాలకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు

## మద్యం నియంత్రణపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఉద్యమం

**మునుగోడు అక్టోబర్ 16 (నినాదం)** మును గోడు నియోజకవర్గం, యాదాద్రి భువన గిరి జిల్లా. నారాయణపురం, మండల ప్రజలం దరికీ హృదయపూర్వక నమస్కారాలు. మును గోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన, సమాజహితమైన నిర్ణయాలపై ప్రజలకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఆయన వైన్ షాపుల నిర్వహణపై తీసుకున్న చర్యలు ం సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు మాత్రమే అనుమతించడం, సిట్టింగ్ పర్మిషన్ రద్దు చేయడం, బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించడం, వైన్ షాపులు ఊరుకి బయట ఉండాలనే ఆదేశం ం ఇవన్నీ మునుగోడు ప్రజల భవిష్యత్తును కాపాడే దిశగా తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలు.ఈ నిర్ణయాల వెనుక ఉన్న ఆవశ్యకతను మన గ్రామాల్లో జరిగే సంఘటనల ద్వారా అర్థం చేసుకోవచ్చు. మధ్యతరగతి కుటుంబాలు, రోజు వారి కూలీలు, ముఖ్యంగా యువత ం పనులు మానేసి మద్యం బానిసలుగా మారడం, 30 ఏళ్ల వయసుకే జీవితాన్ని చీకటి బాట పట్టడం వంటి ఘటనలు మనం తరచూ గమనిస్తున్నాం. పర్మిట్ రూములు మూసివేయడం వల్ల బహిరంగ తాగుడు తగ్గి, గొడవలు తగ్గి, మహిళలపై వేదింపులు తగ్గుతాయి. ఇది సమాజంలో శాంతి పునరుద్ధరణకు దారితీసే పాజిటివ్ మార్పు.ఈ మార్పును ప్రారంభించాల్సిన అవసరాన్ని ప్రత్యక్షంగా గమనించిన రాజగోపాల్ రెడ్డి ముఖ్యంగా మహిళల విన్నపాలను పరిగణనలోకి తీసుకొని,మార్పు మన నియోజకవర్గం నుంచే ప్రారంభమవ్వాలి" అనే ఆలోచనతో ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇది కేవలం ఒక ఆదేశం కాదు, ఇది ఒక ఉద్యమం. ఈ ఉద్యమం మద్యం బానిసత్వాన్ని తగ్గించి, కుటుంబ సౌఖ్యాన్ని పెంచి, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకువస్తుంది.వైన్ టెండర్లలో బాహ్య వ్యక్తులు పాల్గొనకూడదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఎందుకంటే, వారికి ఈ నిర్ణయ వెనుక ఉన్న సామాజిక బాధ్యతా భావం, ప్రజల కష్టాలు, గ్రామాల పరిస్థితులు అర్థం కావు. ఈ దృష్టిని అర్థం చేసుకోగల వారు మన స్థానిక కేడర్, మన ప్రజలు మాత్రమే. అందువల్ల, మనందరం ప్రజాహితం కోరే



వ్యక్తులుగా, రాజన్న అభిమానులుగా,ఈ ప్రజాహిత నిర్ణయానికి మద్దతుగా నిలిచి, మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపే బాధ్యతను తీసుకోవాలి.ఇది కొత్త మార్పు మాత్రమే కాదు. 2019లో కూడా బెల్ట్ షాపులను నిర్మూలించిన గ్రామాలకు రూ. 5 లక్షల ప్రోత్సాహక నిధులు మంజూరు చేసి,గ్రామాభివృద్ధికి మార్గం సుగమం చేసిన చారిత్రాత్మక చర్యను ఆయన చేపట్టారు. ఈ మార్పు ద్వారా గ్రామాల్లో ప్రశాంతత పెరుగుతుంది, కుటుంబాల్లో ఆనందం నెలకొంటుంది, సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు మొదలవుతుంది. ఇకపై పని చేసుకునే వారు మద్యం బానిసలుగా కాకుండా, సాయంత్రం ఇంట్లో పరిమితంగా తాగి విశ్రాంతి తీసుకునే అలవాటు ఏర్పడుతుంది. దీనివల్ల ప్రమాదాలు తగ్గి, కుటుంబాలు బాగుపడతాయి, సమాజం బలపడుతుంది.గత పది సంవత్సరాలుగా ప్రజల్లో తాగుడిని ప్రోత్సహించిన ప్రభుత్వాలకు ఇది చెంప పెట్టు లాంటి చారిత్రాత్మక నిర్ణయం. ఈ మార్పు ద్వారా మునుగోడు సమాజం మళ్లీ స్వచ్ఛమైన, సుస్థిరమైన, సాంస్కృతిక విలువలతో నిండిన మార్గంలో నడుస్తుందని,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. "మన మార్పు మన చేతుల్లోనే ఉంది. మన సమాజాన్ని, మన భవిష్యత్తును మనమే నిర్మిద్దాం. తాను మద్యపానానికి వ్యతిరేకిని కాను, కానీ రోజంతా తాగే మద్యం బానిసత్వానికి వ్యతిరేకిని, అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు.ఈ నినాదాన్ని మనమందరం హృదయపూర్వకంగా ఆచరణలో పెడుతూ, మునుగోడు నుంచి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మార్పు కోసం ఒక్కటవుదాం. ప్రజా ప్రయోజనాన్ని కాపాడే ఈ నిర్ణయానికి మద్దతు తెలపడం మనందరి కర్తవ్యం. ఈ మార్పు మన కుటుంబాలను, మన భవిష్యత్తును రక్షించే మార్గం కావాలి. మన పిల్లల భవిష్యత్తు సురక్షితం కావాలంటే, ఈ మార్పు మన అందరం అంగీకరించాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్లు ఫోరం మండల అధ్యక్షుడు దోనూరి జైపాల్ రెడ్డి మునుగోడు,నియోజకవర్గ ప్రజలను కోరారు.

## వేటగాళ్ల బైండోవర్

**మహాదేవపూర్ అక్టోబర్ 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో అటవీ జంతువుల కోసం ఉచ్చులు పెట్టే వేటగాళ్లను గురువారం ఎస్సై రమేష్ తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లింకల గడ్డ, పలిమెల, బోడాయిగూడెం, ముకునూరు, గ్రామాలలో అడవిలో అటవీ జంతువుల కోసం ఉచ్చులు బిగించి వేటాడే అనుమానాస్పద వేటగాళ్లను స్థానిక పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువుల కోసం అడవిలో ఉచ్చులు బిగించడం కరెంటు వైర్లను తగిలించడం వల్ల మనుషుల ప్రాణాలు సైతం పోతున్నాయని, అటవీ జంతువులను వేటాడి మాంసం విక్రయించిన, భుజించిన చట్టరీత్యా నేరమని, వారికి సహకరించిన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి ఈ 50 వేల రూపాయల జమానత్ మీద తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

## సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి

**- గిట్టుబాటు ధర లేక మోసపోతున్న రైతులు**

**-సిపిఐఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 16(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని,పత్తికి కనీస మద్దతు ధర 10075/- రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆరుకాలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు,.ప్రభుత్వాలు రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అది మాటల్లోనే ఉందని, ప్రతి సంవత్సరానికి పెట్టుబడే రెండింతలు అవుతుందని దానికి తగిన ప్రతిఫలం లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.పత్తి దిగుమతి పై ఉన్న 11% సుంకాన్నికొనసాగించాలి.సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనేప్రారంభించాలి.పత్తి కొనుగోలు కేంద్రాల బాధ్యత నుండితప్పుకోవాలనుకుంటున్న ప్రభుత్వ విధానాన్ని ఉపసం హరించుకోవాలి.అనీప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధమైన డిమాండ్లను ప్రభుత్వంనెరవేర్చకపోతే,పక్షంలో రైతుల్ని అందర్నీ కలుపుకొని ఉద్యమం చేపట్టి సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీమండల నాయకులు ఆర్గనైజర్ బాణాల రాజన్న, దొంతు మమత,కందాల రమేష్, కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు..

## సిపిఆర్‌పై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (నినాదం):** "కార్డియో పల్మనరీ రిససిటేషన్" విధానం పై విద్యార్థులకు అవగాహన సదస్సు. మరియు పొగాకు, మాదక ద్రవ్యాల వినియోగం వాటి దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఏకే విశ్వనాథరెడ్డి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఎస్ ఆర్ టి జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, విద్యార్థిని, విద్యార్థులకు ముల్కనూర్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.అత్యవసర పరిస్థితుల్లో ఒక వ్యక్తికి సిపిఆర్ ద్వారా ఏవిధంగా చికిత్స అందించాలి, విధి విధానాలు , సిపిఆర్ అవశ్యకత, అసలు విద్యార్థిని విద్యార్థులకు ఎందుకు ఈ అవగాహన కార్యక్రమాలు అనే విషయాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగింది, దీనితో పాటు పొగాకు ఉత్పత్తులు మరియు మాదక ద్రవ్యాల సేవనం వలన వ్యక్తిగతంగా మరియు సమాజం పై కలిగే దుష్ప్రభావాలు వివరించుతూ ఏ విధంగా వాటి బారిన పడకుండా వారితో పాటు వారి కుటుంబాలను కాపాడుకోవాలి అనే విషయాలతో కూడిన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందిఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి, సిబ్బంది మల్లీశ్వరి రత్న భారతి కళ రాజు వనజ స్వరూప , రాజేందర్, ఆశ కార్యకర్తలు గంగా జమున రజిని మరియు 108 సిబ్బంది రవి, కృష్ణం రాజు , ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 17 అక్టోబర్ 2025


### 18న నిర్వహించే

## బీసీల బంద్ విజయవంతం చేయండి

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్**



**కోదాడ, అక్టోబర్ 16(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు లో స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18 న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. స్థానిక పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వెంకన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కోర్ట్ లలో క్లియర్ చేసిన తర్వాతనే నిర్వహించాలి అని, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక, కులగణన లెక్క తీసిన తర్వాత మా జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. మేము ఏమైనా ఎమ్మెల్యే, ఎంపీ మంత్రి పదవి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులు, అడుగుతున్నామా అని, కేవలం సర్పంచ్, ఎంపిటీసీ, వార్డు మెంబర్ లు మాకు ఇస్తుంటే ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి మా నోటికాడి ముద్దను లాగివేస్తున్నారు అని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇస్తే మేమేమైన అడ్డుపడ్డమా అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో మారిజర్వేషన్ల జోలికి ఎవ్వరు రావొద్దని,42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 18 న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో అందరూ పాల్గొని, ఈ బంద్ కి విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆర్టీసీ, సకల జనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతగొని జనార్దన్,జాతీయ నాయకులు సిరికొండ శ్రీనివాస్, మేకల లక్ష్మయ్య, సత్యనారాయణ యాదవ్, కాశయ్య గౌడ్, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, రమేష్ గౌడ్, రవీందర్ మాదిగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌లకు సిపిఐ పూర్తి మద్దతు




**మిర్యాలగూడ అక్టోబర్ 16(నినాదం):** బిసిలకు 42శాతం రిజర్వేషన్ కోరుతూ నిర్వహించే బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దదింపాలన్నారు.బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రిజర్వేషన్ల హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న బీసీ బందును జయప్రదం చేయాలన్నారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునరాలోచించి 65 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ముందుకు రావాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయీద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, గోగుల యాదగిరి, మహిళా సమాఖ్య నాయకులు నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంత, మధ్యాహ్న భోజనం జిల్లా నాయకురాలు. బంటు రాజేశ్వరి మహిళా సమాఖ్య టౌన్ కార్యదర్శి ఎస్కే షమీం, జి రమేష్, భాస్కర్, పరమేష్, రాములు పాల్గొన్నారు.

## డిసిసిఅధ్యక్షుడుగా నియమించాలని సీనియర్ నేత రామలింగ యాదవ్ దరఖాస్తు

**ఎన్నికల ఇంచార్జ్ మహంతికు వినతి**



**మిర్యాలగూడ అక్టోబర్ 16 (నినాదం) :** నాలుగున్నర దశాబ్ద కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా తనకు నియమించాలని కోరుతూ మిర్యాలగూడకు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతికి వినతి పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సమక్షంలో అందజేశారు. ఏపీసీసీ, టిపిసిసి సభ్యులుగా పని చేశారు.1999-2014 సంవత్సరలలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాదాపు పేరు ఖరారై త్రుటిలో కప్పిన విషయం అందరికి తెలిసిందే. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అమలు, కార్యక్రమాల ఇన్చార్జిగా ( అధికార పార్టీ తప్పులను గుర్తించడం) పనిచేశారు.2008 నుండి 2009 వరకు ఆలిండియా హ్యాండీక్రాఫ్ట్ సభ్యులుగా పనిచేశారు. 2005 నుంచి 2010 వరకు మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్ గా చేశారు. దామరచర్ల మండలం, కొండ్రపోల్ పిఏసిఎస్ చైర్మన్ గా 1989-1990 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, 1984-89 వరకు నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవంగలదు. 1986-1989 వరకు జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడుగా పనిచేశారు.1978 నుంచి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు నిర్వహిస్తూఉన్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ మారకుండా నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని నల్గొండ డిసిసి అధ్యక్షుడిగా తనకు నియమించాలని కోరారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలి

**-దళారులకు అమ్మి మోసపోవద్దు**

**-నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



**మునుగోడు అక్టోబర్ 16 (నినాదం)** మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పి పి సి సెంటర్ పులిపల్పుల, కల్వలపల్లి ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గురువారం నల్లగొండ జిల్లా డిసిసిబి చేర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అని తెలిపారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు,మట్టి,పెల్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ " ఏ " 2389 రూపాయలు సాధారణ 2369 రూపాయలు మరియు సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుందన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పేరున్న నేత రాజగోపాల్ రెడ్డి

**-బిశ్వరంజన్ మహంతి**
**ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ**






**మునుగోడు అక్టోబర్ 16 (నినాదం):** సంఘటన సృజన్ అభియాన్ లో భాగంగా, డిసిసి అధ్యక్షుని ఎంపిక కొరకు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకోవడానికి గురువారం మునుగోడు కు ఎఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి తో పిసిసి పరిశీలకులు వచ్చారు... మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు,నాయకులతో డిసిసి అధ్యక్షుని ఎంపికకు సంబంధించి అభిప్రాయాన్ని తీసుకున్నారు... నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నాయకుడు ముఖ్య కార్యకర్త ఏఐసీసీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసి లలో ఎవరిని డిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేసిన మా మద్దతు ఉంటుందని, దాంతోపాటు అధిష్టానం మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన కమిట్మెంట్ కూడా నిలబెట్టుకోవాలని కుండ బద్దలు కొట్టినట్టు ఏకవాక్య తీర్మానాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ కష్టకాలం లో వున్నపుడు రాజగోపాల్ రెడ్డి. పార్టీని బ్రతికించారని గుర్తు చేశారు..2009 నుండి ఈరోజు వరకు ప్రతిపక్షాలకు ఎదురొడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను నిలబెడుతున్నాడని, మొన్నటికి మొన్న ఎంపీ ఎన్నికల్లో ఎవరికీ తెలియని అభ్యర్థిని.ఎంపీగా గెలిపించి సత్తా చాటాడని అన్నారు.ఎంపీగా గెలిపించి వస్తే మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం హామీ ఇచ్చి హామీను నిలబెట్టుకోలేదన్న విషయాన్ని ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీకి తెలిపారు.. మంత్రి పదవి ఇచ్చి మాట తప్పిన విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు ముఖ్య నాయకులు తమ ఆవేదనను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రాజగోపాల్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలలో పేరున్న నాయకుడని, ఆయన స్థాయికి మంత్రి పదవి చిన్నదని, ఇంకా పెద్ద పదవులు అధిష్టించే సత్తా ఉన్న నాయకుడని విశ్వరంజన్ మహంతి కొనియాడారు... ఖచ్చితంగా మీ ఆవేదనను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని, మీ ఓపికకు తగ్గ ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రేజీ ఫాలోవర్స్ ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి. ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టాలని ఏఐసిసి ప్రతినిధి ద్వారా రిపోర్ట్ పంపిస్తామని అన్నారు ఎమ్మెల్సీ, ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, జన్మంత నేను కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుండి నా రక్తంలోనే కాంగ్రెస్ పార్టీ ఉందని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆస్తులు అమ్ముకొని పార్టీని బతికించడానికి నేను పనిచేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పి ఎక్కడ చేయి చాపలేదని కష్టకాలంలో కమిటీ మెంటుతో కాంగ్రెస్ పార్టీ జెండాను బ్రతికించే విధంగా పనిచేశానే తప్ప నా స్వార్థం కోసం మాత్రం పనిచేయలేదా అని అన్నారు. మునుగోడు రాజధానికి కూతబెట్టు దూరంలో ఉన్న చాలా వెనుకబడి ఉన్నదని ఆవేదం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా మునుగోడు లో అభివృద్ధి జరగకుండా అన్యాయం జరిగిందని ఇప్పటికీ ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని మునుగోడు ను అభివృద్ధి లో మందంజలో ఉండాలని ఎంతో ప్రయత్నం చేస్తున్న కానీ అధిష్టానం ప్రభుత్వం సహకరించకపోతే ఎలా ముందుకు పోతామని అన్నారు. ఏఐసీసీ పెద్దలు ఎవరిని డిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేసిన మాకు అభ్యంతరం లేదని తెలిపారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ వలనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం, రాష్ట్ర ప్రభుత్వం గుర్తుపెట్టుకుని నల్గొండ జిల్లాకు ఈ మునుగోడు నియోజకవర్గం అన్యాయం చేయవద్దని, నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ అడ్డాని, ఆ అడ్డాలో మునుగోడు ఒకటి ఉందని, ఆ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నన్ను నా నియోజకవర్గాన్ని గుర్తుంచుకోవాలని ఏఐసిసి కి తెలిపారు. ఈ సమావేశంలో ఎఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వరంజన్ మహంతితోపాటు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పిసిసి పరిశీలకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ వ్యాప్త ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాలయాల పరిశోధనలే సమాజానికి దిక్సూచి




**నల్లగొండ నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం ):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో 2028లో జరగనున్న మూడవ విడత నాక్ మూల్యాంకనం పై సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు గోపికృష్ణ, ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో మారం గోన రెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ అధ్యాపకులు ప్రతి ఒక్కరూ పరిశోధనపై దృష్టి సారించాలని, విశ్వవిద్యాలయ పరిశోధనలు, సమాజానికి దిక్సూచిలా ముందుకు నడపాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తనతోపాటు, పరిశోధక విద్యార్థులు మరియు పీజీ విద్యార్థులను సైతం పరిశోధనల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఉన్నత ప్రమాణాల జర్నలలో ప్రచురించిన పరిశోధకులకు ప్రోత్సాహకాలు సైతం ఈ ఏడాది నుంచి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నాక్ మూడో విడత మూల్యాంకనం 2028లో జరగనున్న దృష్ట్యా విశ్వవిద్యాలయం గత పనితీరు, రాబోవు రోజుల్లో వివిధ విభాగాల చొరవ, వారి భాగస్వామ్యం పై చర్చించారు. ఈ విడత నాక్ ఏ గ్రేడ్ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం ఆచార్య గోపికృష్ణ మాట్లాడుతూ నాక్ ఎప్పుడు ఆవిష్కరణలు మరియు ఉన్నత ప్రమాణాలపై సానుకూలత దృష్ట్యా ప్రతి విభాగం తమ పరిధిలో ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని, పర్యావరణహితమైన పద్ధతులపై మొగ్గు చూపాలని తెలిపారు.అనంతరం గోనా రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రెండు జాతీయ సెమినార్ల ను ఎంజీయూలో నిర్వహించనున్నట్లు , అదేవిధంగా సామాజిక స్పృహ కలిగి అధ్యాపకులు సామాజిక వేదికలు నిర్వహించే చర్చల్లో, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఐక్యూసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, డీన్లు ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య రేఖ, ఆచార్య అన్నపూర్ణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా సుధారాణి, డా శ్రీదేవి, డా అరుణప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు

## పార్టీ కోసం పనిచేసే వారికే జిల్లా కమిటీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం

**డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతి**




**మిర్యాలగూడ అక్టోబర్ 16 (నినాదం):** పార్టీ కోసం పని చేసి ప్రజలలో బలం ఉన్న వారికే డిసిసి అధ్యక్ష పదవి లభిస్తుందని జిల్లా కమిటీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఏఐసీసీ కార్యదర్శి డి సి సి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంగతన్ సృజన్ అభియాన్ సమావేశ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మహంతి మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అందరి ఏకాభిప్రాయంతో పదవులు కల్పిస్తామన్నారు. . నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు 50 వేల పైగా మెజార్టీతో గెలవగా ఎంపి అభ్యర్థులు 3 నుంచి 5 లక్షల మెజార్టీతో గెలిచారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు కమిటీలలో అవకాశం ఉంటుందన్నారు. జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవికి నూతన అధ్యక్షుడిని ఎన్నిక కోసం నాయకుల అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట్, టిపిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు రామలింగ యాదవ్, మహబూబ్ అలీ, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, పొదిలే శ్రీనివాస్, తలకొప్పుల సైదులు. నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, సలీం,ముదిరెడ్డి నర్సిరెడ్డి,దేశిడిశేఖర్ రెడ్డి, ఆరిఫ్, జానీ, మోయిజ్, అబ్దుల్లా,బెజ్జం సాయి, బక్కరెడ్డి,అజ్జరుద్దీన్, ఇమ్రాన్, మేడ సురేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, నాగునాయక్, గోదాల జానకి రామ్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, బంటు శ్రీనివాస్, బంటు రమేష్, వెంకన్న,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## డిపో ఉద్యోగుల సహకారం మరువలేనిది



**చింతపల్లి, అక్టోబర్ 16 (నినాదం)** దేవరకొండ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది సహకారం తాను ఎప్పటికీ మర్చిపోలేనని బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అన్నారు.దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బండ్లగూడ డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం దేవరకొండ డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ రమేష్ బాబును డిపో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి, దసరా, పండుగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపోను వదిలి వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. డిపో ఉద్యోగుల సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమద్, పాపరాజు, టిఐ దీప్‌లాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోల్లు వెంటనే ప్రారంభించాలి



**మునుగోడు అక్టోబర్ 16 (నినాదం)** మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంగం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం మాట్లాడుతూ,ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని" అన్నారు. రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600%-%1800 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని, ఆయన తీవ్రంగా విమర్శించారు.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు.గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు శివర్ల వీరమల్లు రైతులు పర్నే సత్తిరెడ్డి, జక్కలి దేవయ్య, గోలి సైదులు, పర్నె కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాకు రోడ్డు కావాలి ఎమ్మెల్యేకు వినూత్న నిరసన సెగ

**మునుగోడు అక్టోబర్ 16 (నినాదం)** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని,సానబండ కీ వెళ్లాలంటే సరైన రోడ్డు లేక అక్కడి ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.చిన్న చినుకులకే రోడ్డు గుంతలు గా మారి వాహనదారులు ఎన్నోసార్లు కింద పడడం జరిగింది. ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని రోడ్డు వేయకపోవడంతో అక్కడి ప్రజలు ఎమ్మెల్యే ఫోటో రోడ్ (బురద )లో పెట్టి మాకు రోడ్డు కావాలి అంటూ వినూత్న ప్రచారం చేశారు.

## ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేయడంలో అంగన్వాడీ టీచర్లు

**- గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**




**మహాదేవపూర్ అక్టోబర్ 16, (నినాదం):** సమాజంలో ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేయడంలో అంగన్వాడీ టీచర్ల బాధ్యత ఎంతో ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోటి రాజబాబు అన్నారు. గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పోషణ ఆహార దినోత్సవం పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేసే బాధ్యత అంగన్వాడి టీచర్స్ పైనే ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతతో పనిచేయాలని పోషణ లోపం లేకుండా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడీ టీచర్లు తీసుకోవాలని తెలిపారు. సిడిపిఓ రాధికా రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు సమతుల్య పోషకాహారం, గర్భిణి రక్తహీనతతో బాధపడకుండా చిరుధాన్యాలతో కూడిన మొలకలు ఆహారం , పాలు గ్రుడ్డు తప్పనిసరిగా ఆహారంలో తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం, అన్న ప్రసన, అక్షరాభ్యాసాలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుస్మిత, చైల్డ్ కోఆర్డినేటర్ తిరుపతి, సూపర్వైజర్లు నాగరాణి, శివరాణి, వీణ పోషణ్ అభియాన్ బిసి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## ఘనంగా పోషణ మాస వేడుకలు



**చింతపల్లి, అక్టోబర్ 16 ( నినాదం) :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ఐసీడీఎస్ కార్యాలయ ఆధ్వర్యంలో పోషణ మాస వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ సక్కుబాయి, ఎంపీడీవో సుజాత, వైద్యాధికారి శ్రీదేవి లు మాట్లాడుతూ చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు ప్రాముఖ్యత తెలియచేశారు. 1000 రోజుల ప్రాముఖ్యత, రక్తహీనత, ఒబెసిటీ. పట్ల అవగాహన కల్పించారు. పోషణ ప్రాముఖ్యతను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ, పార్వతి, అంజమ్మ, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన ఉండాలే



**మహాముత్తారం, అక్టోబర్ 16(నినాదం):** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన కల్గి ఉండాలని వైద్యాధికారులు సూచించారు. గురు వారం మహాముత్తారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , బోర్లగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సిపీఆర్ పై డాక్టర్లు డి .మమత, యమ్ జ్యోతి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపీఆర్ అనేది కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొంటున్న ఊపిరి పీల్చ డంలో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులను తిరిగి పునరుద్దరించడానికి లైఫ్ సేవింగ్ టెక్నిక్ గా ఉపయోగ పడుతుందన్నారు. మీ భుజాలను చేతులపైకి నిటారుగా ఉంచి, ఛాతీని కనీసం 5 నుండి 6 సెంటీ మీటర్ల (2 నుండి 2.5 అంగుళాలు) లోతుకు నొక్కాలన్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో వ్యాపారుల్లో కరువైన స్పందన**

**గత టెండర్లలో ఉన్న పోటీ కనిపించడం లేదు**

**అక్టోబర్ 18తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు**

# కిక్కులేని లిక్కర్



**కోదాడ (నినాదం) :** లిక్కరుకు ఆశించిన కిక్కు దక్కడం లేదు. భూముల క్రయవిక్రయాలు తగ్గిపోవడం.. చేతిలో ఆశించిన స్థాయిలో డబ్బులేక పోవడం.. ప్రభుత్వం లైసెన్స్ ఫీజును భారీగా పెంచడం.. నిర్వహణ ఖర్చులు రెట్టింపు కావడం .. వెరసి మద్యం టెండర్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మద్యం దుకాణాలకు ప్రభుత్వం ఇటీవల టెండర్లు ఆహ్వానించిన విషయం తెలిసిందే. అత్యధిక లిక్కర్ అమ్మకాలు జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడం అబ్కారీ శాఖను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. టెండర్లు పిలిచాం.. దాఖలు చేయండి అంటూ మద్యం వ్యాపారులను అభ్యర్థిస్తుండడం విశేషం.

**కనిపించని ఉత్సాహం...**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో లిక్కర్ వ్యాపారులు వైన్ షాపుల నిర్వాణ కోసం ఈసారి అశించినంత ఉత్సాహం చూపించడం లేదు. లైసెన్సు పునరుద్ధరణ, కొత్త దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 18 చివరి తేదీగా ఎక్సైజ్ శాఖ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య గతంలో కంటే గణనీయంగా తక్కువగా ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గతంలో నిర్వహించిన వైన్ షాపు టెండర్ల దరఖాస్తులు 335 పాపులు ఉండగా ప్రస్తుతం అందులో ఆరు షాపులను సంఖ్యను తగ్గించారు. ప్రస్తుతం 329 షాపులకు మాత్రమే ఎక్సైజ్ అధికారులు టెండర్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు .యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 వైన్ షాపులకు, నల్గొండ జిల్లాలో 154 వైన్ షాపులకు టెండర్ దరఖాస్తులు స్వీకరిస్తుంటే అదే సూర్యాపేట జిల్లాలో గతంలో 99 వైన్ షావులకు టెండర్ దరఖాస్తులు స్వీకరించగా ప్రస్తుతం ఆరు షాపులకు ఆదాయం రావడంలేదని 93 షాపులకు మాత్రమే టెండర్ల దరఖాస్తుల ప్రక్రియ ను కొనసాగిస్తున్నారు. ఆశించిన స్థాయిలో సేల్స్ లేవని సూర్యాపేట జిల్లాలోని మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి పాలకీడు తో పాటు కోదాడ టౌన్ లోని ఒక షాప్ కు లైసెన్స్ ఇవ్వడానికి ఎక్సైజ్ అధికారులు నిలిపివేశారు. 2023 సంవత్సరంలో నిర్వహించిన టెండర్ దరఖాస్తుల స్వీకరణలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,276 దరఖాస్తులువచ్చాయి అందుకుగాను ప్రభుత్వానికి 305.52 కోట్ల ఆదాయం చేకూరింది. కాగా ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో 93 వైన్ షాపులకు 81 దరఖాస్తులు మంగళవారం నాటికి అందినట్లు తెలుస్తుంది. గతంలో నిర్వహించిన వైన్స్ షాప్ టెండర్లు ఇదే కాలంలో టెండర్ నోటిఫికేషన్ వెలువడగానే వ్యాపారులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. మద్యం విక్రయ అనుమతుల కోసం పోటీ చెలరేగి, కొన్ని షాపులు రెండింతలు ధరలకు బిడ్లు నమోదు చేయబడ్డాయి. అయితే ఈసారి ఆ ఉత్సాహం ఎక్కడా కనిపించడం లేదు. అధికారుల అంచనా ప్రకారం జిల్లాలో షాపులకు నిర్వాహణ కోసం భారీగా టెండర్లు వస్తాయని భావిస్తున్నారు. . టెండర్ ఫీజు పెంచడమే ప్రధాన కారణ మా... లైసెన్స్ రిన్యూవల్ ఫీజులు, భద్రతా డిపాజిట్లు, బిల్లుల పెరుగుదల గతంలో టెండర్ దరఖాస్తుల కలసి వ్యాపారులకు భారమవుతున్నాయి. ఫీజు 2 లక్షలు ఉంటే ప్రస్తుతం మూడు లక్షల పెంచడంతో వైన్స్ టెండర్లు. దరఖాస్తులు చేయడానికి వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన బహుజన మిత్రమండలి సభ్యులు




**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాసరి పెండల లక్ష్మణ్ కుటుంబానికి భూంపల్లి గ్రామానికి చెందిన బహుజన మిత్రమండలి అండగా నిలిచారు.,అక్బర్ పేట-భూంపల్లి మండల, భూంపల్లి గ్రామానికి చెందిన దాసరి పెంద్యాల లక్ష్మణ్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని తెలుసుకొని బహుజన మిత్రుల అద్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి చేయుతగా 50 కేజీల బియ్యాన్ని అందించారు. దాసరి సంక్షేమ సంఘం సభ్యులు బహుజన మిత్రులు ఉన్నారు.

# రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి యుటర్న్ : ట్రాఫిక్ సిఐ ప్రశాంత్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి యు- టర్న్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ తెలిపారు. గురువారం హిలిక్స్ హాస్పిటల్ మదీనాగూడ యూటర్న్ వద్ద నిర్వహిస్తున్నా వాటర్ లైన్ నిర్మాణ పనులను మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ తీవ్రంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల కొరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కోసం మదీనాగూడలోని హిలిక్స్ హాస్పిటల్ వద్ద ఉన్నా యు- టర్న్ ను మదీనగూడలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యు- టర్న్ కు మార్చబడిందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం యూ-టర్న్ ఒక సాధనం కాదు, ట్రాఫిక్ ప్రవాహాన్ని నియంత్రించే ఒక ప్రక్రియలో ఇది ఒక భాగమని, ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# శబరిమలకు కాలినడకన బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**వికారాబాద్, అక్టోబర్ 16(నినాదం):**

వికారాబాద్ పట్టణం నుండి గురువారం ఐదుగురు అయ్యప్ప మాలదారులు శబరిమల వరకు పాదయాత్రగా బయలుదేరారు. ఇరుముడి కట్టుకొని భక్తి శ్రద్ధలతో ఉత్సాహంతో ప్రయాణాన్ని రెట్టిపంపు ఉత్సాహంతో స్వాములు రాకేశ్ స్వామి, కారంపొడి వెంకట్ స్వామి, శ్రీనివాస్ గౌడ్ స్వామి, సాయి కృష్ణ స్వామి మరియు శ్రీనివాస్ స్వామి. స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులు వీరికి ఆశీర్వచనాలతో వీడ్కోలు పలికారు. భక్తి మార్గంలో సాగుతున్న ఈ పాదయాత్ర శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి చేరే వరకు కొనసాగనుంది. ఈ స్వాములకు పాదయాత్ర పూర్తి అయ్యే వరకు అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయాని దిగ్విజయంగా స్వామీ వారి సన్నిధి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

# పొగాకు ఉత్పత్తులు వాడకం, ఆరోగ్యనికి హానికారం

**బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం**

**అతిక్రమిస్తే రెండేళ్ల జైలు, జిల్లా పొగాకు నియంత్రణసూపెర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి**




పటాన్ చెరు. అక్టోబర్. 16(నినాదం) అమీన్పూర్ పరిధిలోని లింగమయ్య కాలనీ పట్టణా ఆరోగ్య కేంద్రం నందు నందు పొగాకు నియంత్రణ పైన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేసినారు. పలు విద్య సంస్థల సందర్శించి విద్యార్థి విద్యార్థులకు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక అశోక్ నగర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల నందు పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించడం జరిగింది. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో పరిధిలోనే పలు పాన్ షాపులు సందర్శించడం జరిగింది సందర్శించడం జరిగింది. 18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి చట్టం 2003సెక్షన్ 6 బి ప్రకారము 200 రూపాయల జరిమానా విధించడంజరిగింది. ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికిఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది షాపు వారు పాలుగొన్నారు.

**తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన**

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**వికారాబాద్, అక్టోబర్16(నినాదం) :** జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి నిరుపేదలు వైద్యం కోసం వస్తారని వారికి సావధానంగా చికిత్స అందించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. ప్రజల ఆశీస్సులు పొందడం అదృష్టంగా భావించాలన్నారు. సేవా దృక్పథంతో పని చేయాలని చెప్పారు.

# ఓల్డేజ్ హెూమ్స్ నిబంధనలు తప్పనిసరి

# నిర్వాహకులతో జరిగిన సమావేశం

**జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్16,(నినాదం):** మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆద్వర్యంలో ఓల్డేజ్ హెూమ్స్ నిర్వహణ సెంటర్స్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్స్ నిబంధనలు పాటించాలన్నారు. రక్షణ చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంబంధిత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజల అదుబాటులోకి త్వరలో అల్వాల్ టిమ్స్ హాస్పటల్

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**అల్వాల్, అక్టోబర్ 16( నినాదం) :** అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించారు. హెల్త్ డిపార్ట్మెంట్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పనులు ఎలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులతో పేదవాడు అత్యవసర సమయాలలో వైద్యం కోసం హాస్పటల్ కు వచ్చినప్పుడు ఎటువంటి కన్ఫ్యూజన్ లేకుండా వారికి ఎక్కడెక్కడ ఏ సేవలు అందుబాటులో ఉంటాయో హాస్పటల్లోకి వచ్చిన వెంటనే తెలిసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి కావడానికి ఏరకమైన సహాయ సహకారాలు అవసరమైనా అందిస్తానని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ దృష్టికి కూడా తీసుకువెళ్లి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ కూడా ఇందులో విలీనం అయినందున ఇక్కడ టీచింగ్ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేస్తున్నారని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అన్ని వసతులతో ఇంత మంచి హాస్పటల్ ఏర్పాటు కావడం ఆనందంగా ఉందని, 1000 పడకలు అందుబాటులోకి రానున్నాయని, న్యూరాలజీ, ట్రామాకేర్, క్యాన్సర్, ఆర్థోపెడిక్ మొదలగు 19 విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని,మెడికల్ కాలేజీ కూడా 23 విభాగాలతో టీచింగ్ హాస్పిటల్ ఏర్పాటు కాబోతుందని, మెరుగైన వసతులతో అతి తొందరలోనే నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, వైస్ చైర్మన్ లు కదిర్వన్,యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్,వేణుగోపాల్ రెడ్డి,రామ్, బాలరాజు, హయత్ తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట్ షబ్ రిజిస్టార్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

**ముఖ్యతిథిగా కమీషనర్, కలెక్టర్ మను చౌదరి, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి హాజరు**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్16,( నినాదం):** శామీర్ పేట లో సబ్ రిజిస్ట్రార్ వివాహాముల అధికారి కార్యాలయ నూతన భవనం ప్రారంభించారు. కమీషనర్, ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ జనరల్ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి రిబ్బిన్ కట్ చేసి కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట తహాసీల్దారు యాదగిరి రెడ్డి, జిల్లారిజిస్ట్రారర్ అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్ ఔదార్యం

**గ్రామస్తులకు ఉచిత పథకాలు**



**వికారాబాద్, అక్టోబర్ 16(నినాదం):** ప్రజా సేవచేయడంలో నాయకుడు నిస్వార్థంగా పనిచేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారు కొందరు. ప్రజలను దోచుకుని నిత్యం వారి శాపనార్థలకు లోనవుతారు కొందరు. మరో రకం నాయకులు ఉంటారు ప్రజలను ఆర్థికంగా ఆదుకుని వారి మనుసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఈ కోవకు చెందిన నాయకుడు జిల్లా పరిధిలోని కోట్పల్లి మండలం కరీంపూర్ తాజా మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ నిలిచారు. గ్రామస్తులకు నగదు నజరాను ప్రకటించారు. గ్రామానికి చెందిన ప్రతి ఆడ పిల్ల వివాహానికి రూ 105116 లక్ష ఐదు వేల నూట పదహారులు అందజేయనున్నట్లు గురువారం విడుదల చేయిన ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అబ్బాయి వివాహానికి రూ, 55116,యాభై ఐదు వేయుల నూట పద ఆరు రూపాయలు, ప్రజలకు ఎంగేజ్మెంట్స్, బర్త్ డే, తదితర శుభ కార్యలకు ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా అన్నిమతాల ప్రజలకు ఎవరు మరణించిన ను దహన సంస్కారాల నిమిత్తం రూ, 11000 పద కొండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు అనారోగ్య పరంగా ఆపరేషన్ నిమిత్తమై ఖర్చులకోసం రూ,15000, పది ఐదు వేల రూపాయలు, ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకి గ్రామస్తులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయనున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మొహరం పండుగకి గ్రామస్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సొంత ఇల్లు నిర్మాణానికి స్లాబ్ సమయంలో రూ, 21వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాలు రాజకీయాలతో సంబంధం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని స్పస్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తుల ద్వారా అభినందనలు అందుకున్నారు.

# మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**వైద్య పరీక్షలకు బయటకు పంపితే కఠిన చర్యలు**

**తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 16: (నినాదం) :** మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు బాగా పనిచేస్తే హయ్యర్ రెఫరల్ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు.జిల్లాలో ఉన్న 7 వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందని అన్నారు.వైద్య విధానం పరిషత్ ఆసుపత్రులలో ప్రసవాలు జూలైలో 47 నుంచి సెప్టెంబర్ 74 కు చేరాయని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రిలో మంచి ఫలితాలు రాగా, కల్లూరు, వైరా, సత్తుపల్లి, పెనుబల్లి, మధిర ఆసుపత్రులలో ఆశించిన పురోగతి లేదని కలెక్టర్ అన్నారు. 10 మంది గైనకాలజిస్ట్ స్టాఫ్ ఉన్నప్పటికీ కేవలం 74 ప్రసవాలు మాత్రమే జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నమోదు కూడా మన దగ్గర తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి పరిధిలోని ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి. వైద్య అధికారులతో వెంటనే సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రజలు మన ఆసుపత్రి వైద్యం కోసం రావడం లేదంటే మన పనితీరు బాగా లేదని అర్థమని, ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకంతోనే మన పని తీరు తెలుస్తుందని అన్నారు. వైద్య విధాన ఆసుపత్రులలో నెలకు కనీసం 200 ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ప్రసూతి తర్వాత పుట్టిన పిల్లలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం అవసరమైన బేబీ వార్మర్స్, ఇతర పరికరాల స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు.వైద్య విధాన పరిషత్ సంబంధించి డయాగ్నోస్టిక్ హబ్ కు పంపే పరీక్షల శాంపిల్స్ చాలా తక్కువగా నమోదు కావడానికి గల కారణాలు కలెక్టర్ ఆరా తీశారు. టి.వి.వి.పి. ఆసుపత్రిలో 5 వేలకు పైగా ఔట్ పేషెంట్ ల సంఖ్య ఉన్నప్పటికీ వైద్య పరీక్షలు 1400 కూడా చేసుకోలేక పోవడం ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు.ఓపి కేసుల్లో కనీసం 60 శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వైద్య పరీక్షలకు బయటకు పంపుతున్నారు అనే మాట ప్రజలలో బాగా వినిపిస్తుందని, ఇటు వంటి అంశాలను తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వైద్య విధాన పరిషత్ సంబంధించి ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు అవసరమైన ఎక్స్ రే, ఈసిజి యంత్రాలపై ప్రతిపాదనలు అందించాలని, వారం రోజులలో సిబిపి యంత్రాల డెలివరీ పూర్తి కావాలని అన్నారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా అవసరమైన రోగులకు సర్జరీలు ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించాలని అన్నారు. రాబోయే మూడు నెలల కాలంలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మోకాల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మేజర్ శస్త్ర చికిత్స లకు అవసరమైన పరికరాలను ఎం.ఐ.డి.సి. ఉన్నతాధికారులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో జిల్లాకు తెప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కంటి శస్త్ర చికిత్సల నిర్వహణకు స్పెషల్ ఓటి నిర్మాణం తిరుమలాయపాలెంలో చేసేలా ప్రతిపాదనలు అందిస్తే రెవెన్యూ మంత్రితో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. మన ఆసుపత్రి నుంచి చేసిన రిఫరెన్స్ ఫాలో అప్ చేయాలని అన్నారు.మన దగ్గర నుంచి ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, పాలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి రమేష్, సూపరింటెండెంట్లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

